# బతుకమ్మ

20 ఏప్రిల్ 2025

## లోపలి కమ్మల్లో..


కవర్ స్టోరీ



రణయోధుడి రజతోత్సవ సంతకం

ఒక ఉద్యమం ఎందుకు పుడుతుంది? ఒక తిరుగుబాటు ఎందుకు తలెత్తుతుంది? ఒక సమాజం నిరంతరం అణచివేతకు గురైనప్పుడు.. ఆర్థిక, రాజకీయ, సామాజిక అసమానతలతో కుంగిపోయినప్పుడు.. సాంస్కృతిక విధ్వంసం జరిగినప్పుడు!


5

20



జాయ సేనాపతి..

22 కథ..



25



ఆటిజం..
టెన్ కమాండ్‌మెంట్స్

అవే ఆనందకరమైన క్షణాలు..

31




## పాలనా సౌధం కేసీఆర్



**ఉద్యమంలోనే** కాదు పాలనలోనూ తెలంగాణను శిఖరాయమానం చేసిన ప్రతిభ కేసీఆర్‌ది. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం అనేక సందర్భాల్లో కీర్తించింది. ఈసడించుకున్న తెలంగాణను ఇంద్రధనుస్సులా మార్చిన దిక్సూచి కేసీఆర్. తెలంగాణ ఏర్పడితే చీకటి అయితదని శాపనార్థాలు పెట్టినోళ్ల కండ్ల ముందు వెలుగుజిలుగుల విద్యుత్‌తేజమై ప్రజ్వరిల్లేలా చేశారు. గోదావరిని కాళేశ్వరంతో ఎత్తిపోసి దేశానికి కేసీఆర్ జలసందేశాన్ని ఇచ్చారు. అంతర్రాష్ట్ర జల వివాదాల పరిష్కారానికి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభోత్సవ సన్నివేశమే సజీవ తార్కాణం. గోదావరితో బంధం ఉన్న నాటి మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆహ్వానించి సుహృద్భావ సందేశాన్ని ఇచ్చారు. యాదాద్రి శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయ పునర్నిర్మాణం, నూతన సచివాలయం, జిల్లా సమీకృత కలెక్టరేట్ల సముదాయాల నిర్మాణాలే కాదు తండాలను గ్రామ పంచాయతీలుగా చేయటం, దళితబంధు వంటి సాహసోపేత కార్యక్రమాలను కేసీఆర్ మాత్రమే చేపట్టగలరని నిరూపించారు.

**సంక్షేమ స్వర్ణయుగం..**

ఉరిసిల్లగా మారిన సిరిసిల్లను, పాతంపట్టిపోయిన పోచంపల్లిని సిరుల మల్లెలుగా బీఆర్ఎస్ పాలన మార్చింది. కేసీఆర్... రైతు ఇంట కనులపంట అయ్యిండు. రైతుబంధు, రైతుబీమా పథకాలతో ఎవుసం మెడలో సింగిడైండు. 24 గంటల ఉచిత కరెంట్‌తో ఇల్లిల్లూ వెలుగైండు. మిషన్ భగీరథతో తడారిన తెలంగాణ గొంతులో మంచినీరైండు. పుట్టిన బిడ్డకు కేసీఆర్ కిట్ అయిండు. గర్భందాల్చిన ఆడబిడ్డకు మేనమామలా న్యూట్రిషన్ కిట్ అయ్యిండు. దళితబంధుతో వెలివాడల్లో కాంతులీనిండు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఓవర్సీస్ స్కాలర్‌షిప్స్... ఇలా సంక్షేమంలో కేసీఆర్ పాలన 'తెలంగాణకు స్వర్ణయుగం' అని కవి, గాయకులు తమ రచనల్లో ఆకాశానికి ఎత్తారు. ఈ ఘన వారసత్వాన్ని పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకల సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు మననం చేసుకుంటున్నాయి.


ఈ సంచికపై మీ అభిప్రాయాలను మాకు తెలియజేయండి.

పోస్టు ద్వారా

**బతుకమ్మ, నమస్తే తెలంగాణ, 8-2-603/1/7,8,9, కృష్ణాపురం, రోడ్‌నంబర్.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.**

ఈ-మెయిల్ : sunmag@ntnews.com